రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి నుండి సిరిసిల్లకు వెళ్లే దారిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పలు ప్రదేశాలను అధికారులు శుక్రవారం పరిశీలించారు. యాక్సిడెంట్లు జరుగుతుండడంతో వాటిని అరికట్టేందుకు రోడ్లు భవనాల శాఖ అధికారులతో శుక్రవారం కామారెడ్డి రూరల్ సీఐ రామన్ వారితో కలిసి పరిశీలించారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కామారెడ్డి నుండి సిరిసిల్ల వెళ్లే రోడ్డు ఉగ్రవాయి గ్రామ శివారులో గల మైసమ్మ గుడి కి దగ్గరలో ఉన్న యూటర్న్ బ్లాక్ స్పాట్, అదేవిధంగా వృద్ధాశ్రమం దగ్గర గల హాట్‌స్పాట్‌లను కామారెడ్డి ఆర్ అండ్ బి డిఈఈ, ఏఈ, కామారెడ్డి రూరల్ సిఐ రామన్, దేవునిపల్లి ఎస్ఐ రాజు వారితో కలిసి పరిశీలించారు. ఈ ప్రాంతాన్ని యాక్సిడెంట్లు జరగకుండా ఉండేందుకు గాను సైన్ బోర్డ్స్, వైట్ మార్క్స్ రోడ్డు పైన వేసి స్పీడ్ లిమిట్ బోర్డులు వేయాలని నిర్ణయించినట్లు పట్టణ సిఐ రామన్ తెలిపారు.

అమర్నాథ్ యాత్రికులకు
ఉచితంగా ఫిట్‌నెస్ మెడికల్ సర్టిఫికెట్

- దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు : జీజీహెచ్ సూపరింటెండెంట్

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

అమర్నాథ్ యాత్రకు వెళ్తున్న యాత్రికులకు కావలసిన మెడికల్ సర్టిఫికెట్ నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఉచితంగా ఇవ్వనున్నట్టు ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళారులు చెప్పే మాటలు నమ్మి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని, అమర్నాథ్ యాత్రకు వెళ్లే యాత్రికులు ఈ క్యాంపునకు వచ్చి మీకు కావలసిన మెడికల్ సర్టిఫికేట్ ఉచితంగా తీసుకోవచ్చుని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాల కోసం నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ను రూమ్ నెంబర్ 44 లో, ఫోన్ నెంబర్ 8247853678, సంప్రదించాలని సూచించారు.

పొద్దంత ఎండ.. పొద్మికి వాన


వర్షంలో తడిచిన ధాన్యం

- సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో రాళ్ల వర్షం
- ఈదురుగాలు ధాటికి పంటలకు తీవ్రనష్టం
- అన్నదాతలను వదలని అకాల వర్షాలు
- పిడుగుపాటుకు మూడు గేదెలు మృత్యువాత


నవీపేట్‌లో ధాన్యం ఆరబెట్టిన చోట నిలిచిన వర్షపు నీరు


నందిపేట్ : పిడుగుపాటుకు మూడు గేదెలు మృత్యువాత

నవతెలంగాణ-విలేకరులబృందం

పొద్దంతా భానుడు భగభగ లాడుతుండగా.. సాయంత్రం వేళ ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొని వాతావరణం చల్లబడి ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. శుక్రవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఆరబెట్టిన ధాన్యం పలుచోట్ల తడిచి ముద్దవగా, కోతకు వచ్చి వరి నేలవాలింది. ఏప్రిల్ నెలలో తరుచూ రాళ్ల వర్షం కురుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా ధాన్యం సేకరణ వేగంగా చేపట్టడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ధాన్యం ఆరబెట్టేందుకు తప్పని తిప్పలు

నవీపేట్ : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిముద్దవుతుంది. అకాల వర్షం కారణంగా వరి కోతలు చేసి ఆరబెట్టెందుకు నానా కష్టాలు పడుతున్నారు. పంట పొలాల్లో ఖాళీ స్థలాలలో, రోడ్లపై వరి ధాన్యం ఆరబెట్టగా రెండు, మూడు రోజులకు వర్షం తరచూ కురుస్తుండడంతో వరి ధాన్యం తడిసి మొలకెత్తి తీవ్రంగా నష్టపోతున్నారు. ఆరబెట్టేందుకు కూలీ ఖర్చులు సైతం పెరగడంతో అన్నదాత విలవిల చెందుతున్నాడు. దానికి తోడు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రలలో ధాన్యం కొనుగోలు నత్త నడకన సాగుతుండడంతో చిన్న, సన్నకారు రైతుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. పండించిన ధాన్యాన్ని వర్షం నుండి కాపాడేందుకు నానాతంటాలు పడుతున్నారు. దాన్యంపై కప్పేందుకు పట్టాల ఖర్చులు సైతం పెరిగి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వరి ధాన్యం కాంటా చేసిన బస్తాలు లారీలు సమయానికి రాకపోవడంతో సంచులలోనే వరి ధాన్యం తడిసి ముద్దయి తీవ్రంగా నష్టపోతున్నారని ఇకనైనా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో చిన్న, సన్నకారు రైతులకు నష్టం వాటిల్లకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

కడగండ్లు మిగిల్చిన వడగండ్ల

మాక్లూర్ : మండల కేంద్రంలో సాయంత్రం వేళ ఒక్కసారిగా రాళ్ల వాన కురిసింది. దీంతో పలు పంటలకు నష్టం వాటిల్లింది. కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయిందని రైతులు వాపోయారు. దిగుబడి రాక, పెట్టుబడి ఎల్లక రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వ రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

ఈదురుగాలులకు నేలవాలిన వృక్షాలు, స్తంభాలు

డిచ్‌పల్లి : అకాల వర్షానికి పెద్ద పెద్ద వృక్షాలు కరెంటు స్తంభాలు నెలకొరిగాయి. శుక్రవారం మధ్యాహ్నం నుండి ఏకధాటిగా కురిసిన వర్షాలకు గాను రహదారుల వెంట ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉన్న వృక్షాలు నేలమట్టం అయ్యాయి. ప్రజలు సైతం ఉక్కిరి బిక్కిరి అయ్యారు. గత కొన్ని రోజులుగా ఎండలు మండుతుండటంతో 44 డిగ్రీల వరకు దంచి కొట్టడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. తాజాగా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది.

కాగా అకాల వర్షాలతో రైతులు వరి కొనుగోలు కేంద్రాల వద్ద వేసిన ధాన్యం సైతం వర్షపు నీటిలో తడిచి ముద్దయింది. మధ్యాహ్నం నుండి విద్యుత్ సరఫరా ఎక్కడికక్కడ నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు.

పిడుగుపాటుకు మూడే గేదెలు మృత్యువాత

నందిపేట్ : ఆర్మూర్ నియోజకవర్గంలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. పలు గ్రామాలలో రాళ్ళ వర్షానికి వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి. పలు చోట్ల రోడ్లపై చెట్లు నేలకొరిగాయి. మామిడికాయలు రాలిపోయాయ్ . నందిపేట్ మండలం కుద్వాన్‌పూర్ గ్రామంలో పిడుగుపాటుకు 3 గేదెలు మృత్యువాత పడ్డాయి. వెల్మల్‌లో సొసైటీకి ఎదురుగా ఉన్న మంచి నీళ్ల ట్యాంక్ పిడుగు పాటుకు పాక్షికంగా దెబ్బతింది.

వర్ని : మద్దతు ధర రావాలంటే ధాన్యం ఆరబెట్టాలని అధికారులు సూచిస్తుండగా.. అకాల వర్షాలతో తడిచి ముద్దవుతుందని రైతులు వాపోతున్నారు. శుక్రవారం కురిసిన అకాల వర్షంతో ఆరబెట్టిన ధాన్యం తడిచి ముద్దయింది. ఉమ్మడి వర్ని మండలంలో చాలా వరకు రైతులు ధాన్యంను దళారులకు ఇది వరకే విక్రయించారు. మిగిలిన ధాన్యం అమ్మేందుకు ఆరబెడుతుండగా.. అకాల వర్షం తీవ్ర నష్టం చేకూరుస్తుందని రైతులు వాపోతున్నారు. అకాల వర్షం ఈదురు గాలులకు ఏమి చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.


మాక్లూర్‌లో కురిసిన వడగండ్ల వర్షం


డిచ్‌పల్లిలో నేలవాలిన చెట్టును పరిశీలిస్తున్న అధికారులు..


డిచ్‌పల్లిలో ఈదురుగాలుల ధాటికి కొట్టుకుపోయిన రేకులు.. నివాసం కోల్పోయిన బాధితులు

రెండవ రోజు 7 నామినేషన్లు

- జహీరాబాద్ స్థానానికి రెండు నామినేషన్‌లు




నిజామాబాద్‌లలో నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్.. జహీరాబాద్‌లో నామినేషన్ స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి రెండవ రోజైన శుక్రవారం ఆరుగురు అభ్యర్థులు మొత్తం ఏడు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ రెండు సెట్ల నామినేషన్లు వేశారని అన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థిగా అరవింద్ ధర్మపురి నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. వీరితో పాటు బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా దేవతి శ్రీనివాస్, స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి శ్రీనివాస్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కండెల సుమన్, స్వతంత్ర అభ్యర్థిగా రాగి అనిల్ నామినేషన్ పత్రాలు సమర్పించారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. కాగా, మొదటి, రెండవ రోజున కలుపుకుని ఇప్పటివరకు మొత్తం ఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు.

జహీరాబాద్‌కు రెండు నామినేషన్‌లు

కామారెడ్డి : నామినేషన్ల పర్వం రెండవ రోజైన శుక్రవారం జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా బి.మారుతి రావు, కె.ఆనందీశ్వర్ ఒక్కో సెట్ చొప్పున, రవి మహాదేవ్ స్వామి రెండు సెట్ల చొప్పున నామినేషన్ పత్రాలను సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతికి అందజేశారు. పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంబందించిన ఆస్తులు, అప్పులు, నేరచరిత్ర వివరాలను ఎప్పటికప్పుడు సంగారెడ్డి రిటర్నింగ్ అధికారి నోటీసు బోర్డుపై ఉంచడం తో పాటు ఎన్నికల కమిషన్ అధికారిక వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలకు affidavit.eci.gov.in ప్రత్యేక వెబ్ సైట్‌లో చూడవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.


మన గ్రోమోర్ దుకాణ సముదాయాలకు తాళం వేసి నినాదాలు చేస్తున్న రైతులు

గ్రోమోర్ షాప్‌కు తాళం వేసిన రైతులు

- నకిలీ విత్తనాలు సరఫరా చేయడంతో నష్టపోయామని ఆవేదన
- నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

నకిలీ విత్తనాలు అంటగట్టడంతో వరి పైరు దిగుబడి అమాంతం తగ్గిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేస్తే వచ్చి పరిశీలించి నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి ఇప్పటికీ ఎలాంటి సాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు గ్రోమోర్ షాపనకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని మన గ్రోమోర్ దుకాణ సముదాయానికి శుక్రవారం తాళం వేసి ఆందోళన చేపట్టారు. రైతులు గంగా కావేరి విత్తనాలు ఇవ్వాలని కోరగా గ్రోమోర్ బీర్కూర్ కంపెనీ, ఆర్కే సోనా కరీంనగర్ ప్రైవేట్ వ్యక్తుల నుంచి కొనుగోలు చేసి ఇక్కడి రైతులకు విక్రయించినట్టు తెలిపారు. వేసిన పంటకు తెగుళ్ల బారినపడి దిగుబడులు తగ్గిపోవడంతో, అన్నదాత శాస్త్రవేత్తలను సంప్రదించినట్టు తెలిపారు.

వివరాలు మెయిన్‌లో..

కార్పోరేట్, మతోన్మాద బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎస్.వెంకట్ గౌడ్ పిలుపు

నవతెలంగాణ-కామారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

కార్పొరేట్ మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎస్ వెంకట గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పది ఏండ్ల కాలంలో దేశంలోని రైతులు, ప్రజలు, కార్మికులు, వృత్తిదారుల వ్యతిరేక విధానాలను అవలంబించిం దన్నారు. పెట్టుబడుదారుల ఆస్తులు పెరగడం కోసం దాని విధానాలను మార్చుకుందనీ, ఒకవైపు దేశంలోని పేదరికాన్ని నిర్మూలించకుండా, నిరుద్యో గాన్ని నివారించకుండా, ఆకలి చావులను అరికట్టకుండా , రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా , కార్మిక చట్టాల్ని రక్షించకుండా, మహిళలపై జరుగుతున్న దాడులను, అత్యాచారు లను, హింసలను, అరికట్టకుండా దేశంలోనే ఓబీసీలలో కులగణన చేయకుండా, బడ్జెట్ కేటాయించకుండా బిజెపి పాలన కొనసాగించింద న్నారు. తిరిగి మళ్ళీ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈరోజు దేశంలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రజల్లోని సున్నితమైన అంశాలను తీసుకొని భావాద్వేగాలని రెచ్చగొట్టి మతోన్మాదం పేరు మీద కార్మిక పోరాటాలను, ప్రజా పోరాటాలను, రైతు పోరాటాలను అణిచివేస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకి, రాజ్యాంగానికి, ఫెడరలిజానికి, దేశ భవిష్యత్తుకు బిజెపి విధానాల ద్వారా ప్రమాదం వచ్చిందనీ, ఇప్పటికే ప్రభుత్వ రంగా సంస్థలను అమ్మేసిందనీ, మళ్లీ బిజెపి గెలిస్తే ఈ దేశాన్ని తాకట్టు పెడుతుందన్నారు. భారతదేశం చాలా ప్రమాదంలో ఉందనీ, ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. భారతదేశం రక్షించబడాలంటే, భారతదేశ ప్రజలు కాపాడబడాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్పొరేట్ మతోన్మాద బీజేపీని ఓడించాలని ప్రజల ఆలోచించి కార్పొరేట్ మతోన్మాద బిజెపిని ఓడించే లౌకిక వామపక్ష శక్తులను అభ్యర్థులను బలపరచా లని పిలుపునిచ్చారు.

దేశంలోని ప్రజా, కార్మిక, రైతాంగ సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి బీజేపీ విధానాలు కొనసాగిస్తుందన్నారు. దాని ఫలితమే నేడు కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్లకు అనుకూల మైన చట్టాలను తీసుకొ చ్చింది. ఇప్పటికే బీజేపీ నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇది ఇలానే బిజెపి విధానాలు కొనసాగితే ఈ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటుందనీ, కాబట్టి మూడోసారి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ప్రజలందరూ సన్నద్ధం కావాలని సీపీఐ(ఎం) ప్రజానీకానికి పిలుపునిస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్ , సురేష్ గోండ, చంద్రశేఖర్ నర్సింలు, అరుణ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ.. పేదల పక్షం



మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

- కామారెడ్డి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకార సభలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కామారెడ్డి

పేదల గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కామారెడ్డి అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన గడ్డం ఇందుప్రియ ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నీ అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, ఇందుకోసం కామారెడ్డి చైర్పర్సన్ తో పాటు కౌన్సిలర్లను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లడమా, ముఖ్యమంత్రిని కామారెడ్డికి తీసుకోవా రావడం త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు.

తనను నమ్మి పార్టీలోకి వచ్చారని, తాను రేవంత్ రెడ్డిని నమ్ముకున్నానని మీ నమ్మకాన్ని మేము వమ్ము చేయమని కౌన్సిలర్లకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కామారెడ్డి పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, ఇల్లు లేని వారికి ఇల్లు, నూతన రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు అన్నిటిని ఎన్నికల తర్వాత అమలు చేయనున్నట్టు తెలిపారు. వీటిపై అప్పుడు నేను మీకు హామీ ఇచ్చాను, ప్రస్తుతం మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కూడా మీకు ఇదే హామీ ఇచ్చారని ప్రస్తుతం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ పని అన్నారు. ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతే మున్సిపల్ చైర్పర్సన్ దృష్టికి లేదా నా దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కారం చేయనున్నట్టు తెలిపారు. ఇకనుండి మీరంతా ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసే పథకాలను వివరించాలన్నారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేను చైర్పర్సన్ గా కావడానికి అన్ని విధాలుగా సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో పాటు సహచర మిత్రులు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. 9 నెలల్లో మేమేంటో చూపిస్తాం అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందిస్తానని ఎవరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తన ఇంటి గుమ్మం తెరుచ్చుకొని ఉంటుందన్నారు. ప్రస్తుత వేసవిలో నీటి సమస్య ఎక్కడ ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తోటి కౌన్సిలర్లకు, మున్సిపల్లోని ప్రజలకు తెలియజేస్తున్నాం అన్నారు.

రామనామంతో రాజకీయం


అభివాదం చేస్తున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

- జిల్లాకు ధర్మపురి అరవింద్ చేసింది శూన్యం
- పట్టుభద్రుల ఎమ్మెల్సీగా నిరుద్యోగులకు జీవన్‌రెడ్డి ఏమీ చేయలే
- కనీసం మంచి చెడులకు పలకరించలే
- ప్రజలను నిండా ముంచాలని చూస్తున్నారు..
- బతుకులు మారాలంటే బిఆర్ఎస్ రావాలి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

'బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ప్రజలు గమనిస్తున్నారు. బిజెపి అభ్యర్థి ఇంతకుముందు జిల్లాకు ఎంపీగా ఉన్నాడు. ప్రజలకు హామీ ఇచ్చాడు పసుపు బోర్డు తెస్తానని.. ఇప్పటికి నెరవేర్చలేదు.. ప్రజలు గమనిస్తున్నారు. ప్రొద్దున లేస్తే పాకిస్తాన్, ఇండియా, హిందూ, ముస్లిం, రోహిన్యా, బంగ్లాదేశ్, వాక్యానించడమే తప్ప ప్రజలకు చేసింది శూన్యం. రామ నామం పేరు చెప్పుకొని రాజకీయం చేయడం తప్ప ప్రజలకు మేలుచేసింది శూన్యం మనమందరం రాముని కొలుస్తాం రాజ్యం కోసం రాముడు ఏం చేశాడో తెలుసుకొని రాముని ఆచరణలు అనుసరించాలని' బీఆర్ఎస్ నిజామాబాద్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం నామినేషన్ వేసిన అనంతరం పాత కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

'కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గతంలో ఇక్కడి నుంచే పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైయ్యారు. ఆయన జిల్లాకు ఉద్యోగస్తులకు చేసింది ఏమిటి..? నిజామాబాద్ జిల్లాలో ఏ ఒక్కనాడు అయినా మన గ్రామాలకు మంచి చెడుకు వచ్చాడా.. ఐదేళ్లు ఎమ్మెల్సీగా ఉండి చేయలేదు ఇప్పుడు ఎంపీగా ఏం చేస్తాడో చెప్పాలి. రేవంత్‌రెడ్డి జూట కోర్ 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పూటకు ఒక మాట.. మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ..ప్రభుత్వం ఏర్పడంగానే రుణమాఫీ చేస్తానన్నావు.. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 135 రోజులు గడుస్తున్న రుణమాఫీ లేదు.. మళ్లీ ఆగస్టు 15.. చేస్తానని మల్లోసారి అబద్ధం ప్రచార మోసపూరిత మాటలు చెప్తున్నాడు. ఈ మోసపూరిత మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీలు అబద్ధపు మాటలు చెప్పి ఓట్ల దండుకునేలా చూస్తున్నారు. వారి మోసపూరిత మాటలు నమ్మకండని' అని అన్నారు. ప్రజలు 40 సంవత్సరాలు నుండి నన్ను ఆదరిస్తున్నారు కాబట్టే రాజకీయంలో రాణిస్తున్నాను.. ఈసారి ఎంపీ ఎలక్షన్లో గెలిపిస్తే.. పార్లమెంట్‌లో కొట్లాడి నిధులు తీసుకొచ్చి నిజామాబాద్ రూపు రేఖల్ని మార్చేస్తాని తెలిపారు. ఆర్మూర్లో ఎమ్మెల్యే ఉన్నప్పుడు ప్రతిపక్షంలో కోట్లాడి ఆర్మూర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్.. బైపాస్ రోడ్లు హైవే బ్రిడ్జిలు తీసుకొచ్చిన ఘనత తనకు దక్కినట్టు గుర్తు చేశారు. అదే పోరాటం అదే స్ఫూర్తి నాలో ఇంకా ఉందని ఆయన గుర్తు చేశారు. కావున వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి సేవకుడిగా పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ, ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సంజయ్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్‌లో సత్తా చాటిన వేల్పూర్ వాసి



నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ రాములు మనవడు అక్షయ్ దీపక్ కు యుపిఎస్సి సివిల్ సర్వీసులో 196 ఆల్ ఇండియా ర్యాంకును పొందాడు. మండల కేంద్రానికి చెందిన దీపక్ కుమారుడు అక్షయ్ దీపక్ సివిల్ సర్వీసులో అత్యుత్తమ ర్యాంకును పొందడం ఎంతో గర్వంగా ఉందని స్థానికులు అన్నారు అక్షయ్ దీపక్ అమ్మ మాధవి, సోదరుడు డాక్టర్ అనురాగ్ దీపక్ కార్డియాలజిస్ట్, వదిన కోనేరు స్నేహ ఇంటర్నల్ మెడిసిన్ అమెరికాలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. అక్షయ్ దీపక్ బీటెక్ ఎంటెక్‌లు ఐఐటి ఖరగ్‌పూర్‌లో చేశారని తెలిపారు. సివిల్‌లో ఉత్తమ ర్యాంకు పొందినందుకు జెడ్పిటిసి భారతీ రాకేష్ చంద్ర, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు జంగం అశోక్, రిటైర్డ్ టీచర్ గంగాధర్ గౌడ్, రిటైర్డ్ టీచర్ సి.ప్రకాష్, సయ్యద్ ఇస్మాయిల్, చంద్రశేఖర్ గౌడ్, పి.సుధాకర్, పిల్లమారి ప్రమోద్, ఎస్ మనోహర్ తదితరులు అభినందనలు తెలిపారు.

విద్యార్థిని సన్మానించిన రిజిస్ట్రార్



విద్యార్థిని సన్మానిస్తున్న రిజిస్ట్రార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో గిరిజన శక్తి స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల క్రితం నిర్వహించిన గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్ లో వర్సిటీ విద్యార్థి నవీన్ కుమార్‌కి రాష్ట్రంలో 4వ ర్యాంకు రావడంతో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి శుక్రవారం తన కార్యాలయంలో విద్యార్థికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యూనివర్సిటీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని రిజిస్ట్రార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీను నాయక్, సాగర్ నాయక్, ఎస్ ఎస్ యుఐ అధ్యక్షుడు శ్రీశైలం, ఉపాధ్యక్షుడు రాజేందర్ ఉన్నారు.

వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా

- సహకార సొసైటీ చైర్మన్ సాంబార్ మోహన్
- అవిశ్వాస తీర్మానానికి ముందే రాజీనామా పత్రం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్, ఐడీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్‌గా కొనసాగుతున్న సాంబారి మోహన్ అవిశ్వాస తీర్మానానికి ముందే సొసైటీ చైర్మన్ రాజీనామా పత్రాన్ని డిసిఓ ఎస్. శ్రీనివాస్ రావుకు శుక్రవారం అందజేశారు. నల్లవెల్లి సహకార సొసైటీ కార్యాలయంలో రాజినామా పత్రాన్ని సమర్పించిన అనంతరం సాంబార్ మోహన్ మాట్లాడుతూ.. వ్యక్తిగత కారణాలతోనే సహకార సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు వివరించారు. ఒక సామాన్య కార్యకర్తగా ఉన్న తనను అప్పటి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆశీర్వాదం, సహాయ సహకారాలతో సొసైటి ఎన్నికల్లో డైరెక్టర్‌గా పోటీ చేసి ఏకగ్రీవంగా ఎన్నికై సొసైటీ చైర్మన్‌గా, ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్ గా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నాలుగేళ్ళు పనిచేశానన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువులు, వరి ధాన్యం, గన్ని బ్యాగుల కొరత, హమాలీల కొరత లేకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రాష్ట్రంలో వచ్చిన మార్పు కు అనుగుణంగా వ్యక్తి గతంగా, కొందరి ఒత్తిడికి, ఇంకొన్ని కారణాలవల్ల చైర్మన్ పదవికి రాజీనామా చేయక తప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి అవకతవకలు జరగకుండా పాలన సాగించనని తెలిపారు.

రెండు పదవులకు ఎసరు..

నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్‌గా ఉమ్మడి జిల్లా ఐడీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్‌గా ఉన్న సాంబారి మోహన్‌పై ఈ నెల 1న అవిశ్వాసానికి 9 మంది డైరెక్టర్లు నోటీసులను డిసిఓ ఎస్ శ్రీనివాస్ రావు కు అందజేశారు. ఈ నెల 3న చైర్మన్, డైరెక్టర్లకు నోటిసులు జారీ చేశారు. శుక్రవారం 11గంటలకు సహకార సొసైటీలో అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశం, చర్చ ఉంటుందని ప్రకటించారు. దానిలో భాగంగానే చైర్మన్ సాంబార్ మోహన్ 10.30 గంటలకు సహకార సొసైటీకి చేరుకుని వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నట్లు లేఖను అందజేశారు. ఇక అవిశ్వాసం పై ఏలాంటి చర్చా లేకుండా వైస్ చైర్మన్‌గా ఉన్న సంస్థాన్ సిర్నపల్లి కి చెందిన డైరెక్టర్ రమేష్ కు తాత్కాలిక చైర్మన్ గా భాద్యతలను అప్పగించారు. అనాడు నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్ గా ఎన్నికై అనూహ్య పరిణా మాల మధ్య ఐడీసీఎంఎస్ చైర్మన్‌గా మోహన్ ఎన్నికయి అనతికాలంలోనే మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఈ బల పరీక్షలో అవిశ్వాసం వీగిపోతుందా? నెగ్గుతుందా? అని ప్రజలు ఎదురు చూశారు. అవిశ్వాసంపై చివరి వరకు తనవంతుగా ప్రయత్నాలు చేసినా ఎలాంటి లాభం లేకపోవడంతో చివరి అరగంట ముందు రాజీనామా సమర్పించడంతో సహకార సొసైటీ చైర్మన్ పదవే కాకుండా ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ పదవులను సాంబార్ మోహన్ కోల్పోయారు.

అధికార పార్టీలోని ఓ కీలక నేత ఈ వ్యవహారం మొత్తం నడిపినట్లు, కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సాంబార్ మోహన్ సిద్ధంగా ఉన్నా చేరికకు రెడ్ సిగ్నల్ రావడం, కాంగ్రెస్‌లో ఇంకొందరు సాంబార్ మోహన్ కు మద్దతుగా చివరి వరకు ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఆయన పదవిని కాపాడుకునేందుకు ఇప్పటికే రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిసినప్పటికి ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ లోనే ఉండనున్నారా.. ? లేక కాంగ్రెస్ గుటికి చేరుతారా.. ? లేక సైలెంట్‌గానే కొనసాగనున్నరా.. ? రాబోవు రోజుల్లో తేటతెల్లం కానుంది. ఏది ఏమైనా మరోసారి ఇందల్ వాయి మండలానికి ఉమ్మడి జిల్లాల చైర్మన్ పదవి వస్తుందో.. రాదో వేచి చూడాల్సిందే.



రాజీనామా పత్రం అందజేస్తున్న సొసైటీ చైర్మన్ సాంబార్ మోహన్

బీసీ సెల్ సభ్యులకు నియామకపత్రం అందజేత



నియామకపత్రం అందజేస్తున్న వినయ్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పివిఆర్ భవన్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రొద్దుటూరు వినయ్‌రెడ్డి జిల్లా ఓబీసీ చైర్మన్ డి. రాజా నరేంద్రగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ సమక్షంలో శుక్రవారం బీసీ సెల్ కమిటీని నియమించారు. కమిటీలో సభ్యులుగా పసుపుల నరేష్, బోస్కర్ వేణు, ఆద్యాల కాళిదాస్‌ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. లోక్‌సభ ఎన్నికల్లో చురుగ్గా పనిచేయాలని, ఎంపీ సభ్యులైన జీవన్ రెడ్డిని గెలిపించుకోవాలని వినయ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ.. ఇదే ఉత్సాహంతో రాబోయే ఎన్నికల్లో కష్టపడి ఎంపీ సీటును అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్‌లో మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ నియోజకవర్గం సాలూర మండలానికి చెందిన సుమారు 150 మంది బీఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. యువకులు మహిళలు అందరూ కష్టపడి పనిచేసి బోధన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని అన్నారు. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్, బిజెపి పార్టీలు రాష్ట్రాన్ని, దేశాన్ని అధికంగా దోచుకున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పిన విధంగా దేశంలో బిజెపికి కూడా బుద్ధి చెప్తారని, పది సంవత్సరాలుగా బీజేపీ దేశాన్ని వెనక్కి నెట్టిందని, వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని, ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కూడా చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందాన్,పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, బోధన్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బిజెపి, బీఆర్ఎస్‌లు ఒక తానుముక్కలే

- బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్



మాట్లాడుతున్న బీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

భారత రాజ్యాంగం కల్పించిన సామాజిక భద్రత, సంక్షేమం, రిజర్వేషన్లను, విద్యా, వైద్యం, ఉపాధి కల్పన తదితర మౌలిక సదుపాయాలను అమలు చేయడంలో వైఫల్యం చెందాయని దండి వెంకట్ ఆరోపించారు. శుక్రవారం బహుజన లెఫ్ట్ పార్టీ (బిఎల్పి) నిజామాబాద్ అర్బన్ కమిటి సమావేశం అర్బన్ కమిటి అధ్యక్షులు ఎం.అజయ్ అధ్యక్షతన సంజీవయ్య కాలనిలోగల గౌడ్ సంఘంలో జరిగింది. ఈ సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ మాట్లాడుతూ.. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు మద్యం, డబ్బులు పంచకుండా ఓట్లు అడిగే దమ్ములేదని విమర్శించారు. ప్రజల ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకొని ఎన్నికల్లో మద్యం, డబ్బులు పంచి భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన వామపక్ష పార్టీలకు ఓటు వేసి బలపర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, పార్టీ నగర నాయకులు టి, రాజు, అక్బర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ప్రారంభం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో కమిటీ చైర్మన్ సాదుల ఉమ శుక్రవారం ప్రారంభించారు. మరుగుదొడ్లు, మూత్ర శాలల నిర్మాణానికి పనులను ప్రారంభించారు. పనులను త్వరగా పూర్తి చేసి కొత్త విద్యా సంవత్సరంలోగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాసం శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ సెక్రటరీ సంధ్య గ్రామ అభివృద్ధి కమిటీ క్యాషియర్ పాలెపు రాజేశ్వర్, పంచాయతీ కారోబార్ దానే రవి, సుభాష్, ఉపాధ్యాయులు లత, స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

జీవన్‌రెడ్డిని గెలిపించండి

- అభివృద్ధిని నేను చూసుకుంటా
- కీమా నాయక్ తాండవాసులకు మాట ఇచ్చిన మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధిని తాను చూసుకుంటానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామ పరిధిలోని కీమా నాయక్ తండాలో ఆయన పర్యటించారు. గ్రామస్తులు, ఉపాధి హామీ కూలీలు, యువకులతో ముచ్చటించి జీవన్ రెడ్డిని పార్లమెంట్ ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మానాల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా కీమా నాయక్ తండాలో కేవలం కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు చేసిందేమీ లేదన్నారు. పది సంవత్సరాలుగా కీమా నాయక్ తాండ పూర్తిగ నిర్లక్ష్యానికి గురైందని, కీమా నాయక్ తండ వాసులందరూ ఏకతాటిపైకి వచ్చి నిజామాబాద్ ఎంపీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని, కీమా నాయక్ తాండ అభివృద్ధిని చూసుకుంటానని ఆయన మాట ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షల వరకు పెంపు, ఉచిత విద్యుత్ బిల్లులు కానీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామని, మహాలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలో భాగంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. రూ.4వేల పెన్షన్, రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఈ గ్రామానికి అన్ని పథకాలు తెచ్చే బాధ్యత తనదని మానాల మోహన్ రెడ్డి మాట ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని మానాల మోహన్ రెడ్డి తండా వాసులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి జక్కు వంశీ, జాక్కు మోహన్, రఘుపతి, మల్లేష్, కొమ్ముల రాజేందర్, జక్కు లింగారెడ్డి, జక్కథలాల్, తిరుపతి, విఠల్, బుర్ర నారాగౌడ్, కొమ్ముల గంగారెడ్డి, పెద్ద గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న మానాల మోహన్ రెడ్డి

అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి ఆర్థికసాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని ముచ్కూర్ గ్రామానికి చెందిన గుండ్ల శ్రావణ్ కుమార్ కు కొంతకాలం క్రితం గుండె బైపాస్ సర్జరీ జరిగింది. వారిది పేద కుటుంబం, ప్రతినెల మందులకు ఇబ్బంది అవుతుండడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించారు. ఆయన నాలుగు నెలలకు సరిపోయే మందులను ఇప్పించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బూరెడ్డి సంతోషం, కోరాడి రాజు, కోరాడి లింబాద్రి, బద్ది అవినాష్, ఓరగంటి నరేష్, బషీర్ రాజు,సాగర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బాధితులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు వెంటనే తెలపాలి : డిపిఓ



పనులను పరిశీలిస్తున్న డీపీఓ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామస్థాయి సమస్యలు వెంటది వెంట జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని డీపీఓ తరుణ్ అన్నారు. జక్రాన్‌పల్లిలో వాటర్ ట్యాంక్, వైఎస్సార్ కాలనీలో కొనసాగుతున్న వాటర్ పైప్ లైన్ పనులను శుక్రవారం పరిశీలించారు. నీటి సమస్య లేకుండా చూడాలని స్థానిక పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఆర్అండ్‌బి సమస్యలు ఏమైనా ఉంటే మండల స్థాయి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శికి, ఎంపీఓకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో సతీష్ కుమార్ ఎంపిఓ యూసుఫ్‌ఖాన్, ఆర్ అండ్‌బి ఏఈ, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



కాంగ్రెస్ కండువాలు వేస్తున్న సునీల్‌కుమార్

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ జక్క గంగాధర్, నాగంపేట్ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ చిట్టెన్న, వేంపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మలారి గంగాధర్, వార్డు సభ్యులు గంగాధర్, పిఏసీఎస్ డైరెక్టర్ ఆకుల రాములు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వారికి సునీల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు సాగాలన్నారు. బాల్కొండ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గడుగు గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, ముప్కాల్ మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, వేంపల్లి మాజీ ఉప సర్పంచ్ ఏట్టెం మహేష్, పార్టీ నాయకులు అబ్రార్, జక్క పోశెట్టి, ధనుష్, శేషాద్రి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన



మంటలు ఆర్పడంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆల్ స్టాఫ్ అండ్ ఆల్ డాక్టర్స్, సెక్యూరిటీ సిబ్బంది హాజరయ్యారు. అగ్ని ప్రమాదాలు ఎలా నివారించుకోవాలో ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా వివరించారు. ఇంట్లో, ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా అప్రమత్తంగా ఉండి వాటిని ఏ విధంగా ఆర్పాల్లో క్షుణ్ణంగా వారికి చూయిస్తూ ప్రత్యక్షంగా వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి పి. నర్సింగ్‌రావు అగ్నిమాపక సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నామినేషన్ దాఖలు చేసిన బాజిరెడ్డి గోవర్ధన్



నామినేషన్ పత్రం అందజేస్తున్న బాజిరెడ్డి

నవతెలంగాణ-కంటేశ్వర్

నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హను మంతుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. అంతకుముందు నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా నివాసంలో ఇష్ట దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్గమధ్యంలో మహా లక్ష్మి నగర్ బ్యాంకు కాలనీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దగ్గర నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ రాజ్యసభ సభ్యులు కెఆర్ సురేష్ రెడ్డి బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా , మాజీ మంత్రులు వి శ్రీనివాస్ గౌడ్, బోధన్ మాజీ శాసన సభ్యులు షకీల్ ఆమెర్ సతీమణి ఆయేష సుల్తానా, జగిత్యాల జడ్పీ చైర్మన్ దావ వసంత ఉన్నారు.

పోలీసుల సేవలు అభినందనీయం

- మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పింజా అశోక్



ఎస్‌హెచ్‌వోను సన్మానిస్తున్న కార్మికసంఘం నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

నేరాల నియంత్రణకు అహర్నిశలు శ్రమించే పోలీసుల సేవలు ఎంతో అభినందనీయమని మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పింజా అశోక్ అన్నారు. పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పూలమాల, శాలువాతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నరేష్, సాయి, వెన్న రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారిణికి సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని తట్టికోట కాలనీకి చెందిన అవంతిక రాష్ట్రస్థాయిలో చిత్రకళలో అవార్డు సాధించడంతో ఆమెను శుక్రవారం బీజేపీ నాయకులు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వినోద్ మాట్లాడుతూ ఒకవైపు చదువు కొనసాగుతూ రాష్ట్ర స్థాయిలో చిత్ర కళలో ప్రతిభ చూపడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని స్థాయిల్లో ప్రతిభచూపి అవార్డులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


అవంతికను సన్మానిస్తున్న నాయకులు

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌ను బిబిపేట మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్‌గా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డిలను బీబీపేట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిబిపేట్ మాజీ సర్పంచ్ గాడి లింగం, తుజాల్పూర్ మాజీ సర్పంచ్ వెంకట్‌గౌడ్, బీబీపేట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న నాయకులు

హెూమ్ ఓటింగ్ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- పోలింగ్ బృందాలు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ

నవతెలంగాణ-కామారెడ్డి/రామారెడ్డి

హెూమ్ ఓటింగ్ నిర్వహణపై పోలింగ్ అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో హెూమ్ ఓటింగ్ పోలింగ్ బృందాలు, మైక్రో అబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు, అత్యవసర పౌర సేవలలో నిమగ్నమైన వారికీ కల్పించిందని అన్నారు. సాధారణ పోలింగ్ తేదీకి ముందుగానే ఈ ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు. ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు తప్పనిసరిగా బ్యాలెట్ ద్వారానే ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటరు జాబితాలో వారి పేరును రెడ్‌పెన్‌తో మార్క్ చేయబడుతుందని, పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్‌లో పోటీ చేసే అభ్యర్థి పేరు, ఏ పార్టీకి చెందిన వారు అని మాత్రమే ఉంటుందని, పార్టీ గుర్తు ఉందని, ఎంచుకున్న అభ్యర్థికి ఎదురురుగా రైట్ టిక్ మార్క్ చేయవలసి ఉంటుందని అన్నారు. ఫారం 13-ఏలో ఓటరు ఇచ్చే ధ్రువీకరణ, పోస్టల్ బ్యాలెట్‌పై సంతకం చేయించాలని, గజిటెట్ అధికారి అటెస్ట్ చేయాలని అన్నారు. 13-బి ఇన్నర్ ఎన్వలప్, 13-సి ఓటర్ ఎన్వలప్, 13-డి ఎలక్టర్ సూచనలపై అవగాహన కలిగించారు. రూట్ మ్యాప్ ప్రకారం నిర్ధారిత తేదీలో వీడియో టీమ్, అభ్యర్థి లేదా ఏజెంట్లతో కలిసి ఓటరు గృహాలకు వెళ్లి పారదర్శకంగా ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఆ సమయంలో ఓటరు అందుబాటులో లేకపోతే మరోసారి సందర్శించాలని, సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. గత శాసన సభ ఎన్నికలలో సుమారు 500 మందికి పైగా ఈ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఈ దఫా పార్లమెంటు ఎన్నికలలో కూడా ఎలాంటి తప్పిదాలకు అవకాశమివ్వకుండా పూర్తి విశ్వాసంతో ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాల మేరకు హెూమ్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతం చేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే పరిష్కారానికి వెంటనే తనకు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డిఆర్‌డిఓ ఎపిడి మురళీకృష్ణ, డీఈఓ రాజు, మత్స్యశాఖ ఎడి వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి : మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్


రామారెడ్డి : అధికారులకు పలు సూచనలు చేస్తున్న కలెక్టర్

అమ్మ ఆదర్శ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

రామారెడ్డి : మండలంలోని పోసానిపేట్, రామారెడ్డి అమ్మ ఆదర్శ మండల పరిషత్ పాఠశాలలను శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులపై పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రారంభించినటికీ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సౌకర్యవంతమైన పాఠశాలగా ఏర్పాటు చేయాలని, పనులు నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి యోసేపు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్, డిఈ శాలిని, ఏఈ సంతోష్, ప్రధానోపాధ్యాయులు మురళి, బ్రహ్మం, ప్రవళిక, దేవుల, వీవోలు, సిఆర్‌పి మహమ్మద్ తదితరులున్నారు.

85 ఏళ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

85 ఏళ్లు పైబడిన వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచి ఓటు హక్కు కోసం ఈనెల 23లోగా బూతు లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో ఇంటి నుంచి ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమత్తులపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 3 నుంచి 8వ తేదీ వరకు అధికారులు వారి ఇంటికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులు వినియోగించుకోవాలని కోరారు. ప్రతిరోజు ఓటింగ్ వివరాలు బిఎల్వోలు అధికారులకు సాయంత్రం తెలియజేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వేయడానికి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలింగ్ కేంద్రం సంఖ్య, బిఎల్ఓ పేరు, సెల్‌నెంబర్ రాయించాలన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లకు మరమ్మతులు, విద్యార్థుల సంఖ్యకు సరిపడా మరుగుదొడ్లు లేకపోతే కొత్తగా నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి వసతి, తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులను పారదర్శకంగా చేపట్టడానికి మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. జూన్ 10 లోగా అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రఘునాథ్ రావు, డిపిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, జ్యోతి, సరళ, స్వప్న, అధికారులు పాల్గొన్నారు.

ఘనపూర్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులుగా శ్రీమన్నారాయణ

నవతెలంగాణ-పర్ని(చందూర్)



చందూర్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష ఎన్నిక చందూర్ మండల పార్టీ అధ్యక్షుడు అంబర్ సింగ్ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణను సభ్యులందరూ ఏకగ్రీవంగా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల సెక్రటరీ సంజీవ్ మాట్లాడుతూ.. పార్టీ తరఫున ఇచ్చే ప్రతి పిలుపులో కార్యకర్తలను అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని, గ్రామం నుంచి లోక్ సభ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు. అధ్యక్షులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. తనకు అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందున పార్టీ కోసం పని చేస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సెక్రటరీ సమాధ్ ఖాన్, మాజీ సర్పంచ్ దాసరి గంగాధర్, మండల ప్రచార కార్యదర్శి కె.లాలు, మాజీ సర్పంచ్ చందర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ సాయిగొండ, మాజీ ఉపసర్పంచ్ సలీం ఖాన్, సీనియర్ నాయకులు బాలరాజుగౌడ్, ఈశ్వర్‌గౌడ్, గైని సాయిలు, టీ గంగాధర్, టి.సాయిలు, టి.గంగాధర్ గ్రామ పెద్దలు తదితరులున్నారు.

కొలతల ప్రకారం పనులు చేస్తేనే పూర్తి కూలి

- ఎంపిడివో శ్రీనివాస్


ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జుక్కల్

కొలతల ప్రకారం పని చేస్తేనే పూర్తి కూలి అందిస్తామని జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని దోస్పల్లి, బంగారుపల్లి, గుండూర్, జుక్కల్ కేంద్రాలలోని ఉపాధిహామీ పనులను, నర్సరీలను, గ్రీన్‌షేడ్, మాస్టర్ రోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు పలు సూచనలు చేశారు. మండలంలోని గ్రామాలలో ఉపాధిహామీ పనులలో కూలీల సంఖ్య పెంచాలని, ఏఫ్ఏలు ఇచ్చిన కొలతల ప్రకారం పనులను చేయాలని అన్నారు. అదేవిధంగా పనులు ఉదయం పూట చేపట్టాలని, ఎండలు పెరగడంతో వడదెబ్బ తగులుతుందని, రక్షణగా ఉదయం వేళ పనులను చేయాలని సూచించారు. పని ప్రదేశంలో డీహైడ్రేషన్‌కు గురికాకుండా పని ప్రదేశంలో కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించినట్టు తెలిపారు. కూలీలు నీటి వసతి కల్పించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవోవో, దోస్పల్లి జీపీ సెక్రటరీ జాదవ్ మనోహర్, బంగారుపల్లి జీపీ సెక్రెటరీ సతీష్, గుండూర్ సెక్రెటరీ రాజు ఆయా గ్రామాల ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

22నుంచి శ్రీ మల్లన్న విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు విజయవంతం చేయండి

నవతెలంగాణ-ముప్కాల్

ఈ నెల 22నుంచి 24వరకు 'శ్రీ మల్లన్న విగ్రహ ప్రతిష్ట' మహెూత్సవాలను నిర్వహించనున్నట్టు 'వేంపల్లి యాదవ సంఘం' పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న బుధవారం మల్లన్న 'విగ్రహ ప్రతిష్ట'తోపాటు 'ధ్వజ స్తంభ ప్రతిష్ట' ఉత్సవాలు ఉంటాయని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. అన్నదాన సత్రం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వేంపల్లి యాదవ సంఘ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతో అభివృద్ధి చేశాం

- ఎంపిపి రఘు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేశామని బీర్కూర్ ఎంపీపీ రఘు తెలిపారు. శుక్రవారం బీర్కూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బీర్కూర్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రఘు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ఎంపిటిసి సభ్యులు మండల డివిజన్ అధికారులు హాజరయ్యారు. మండల పరిధిలోని ఉన్న అధికారులు వారి వారి శాఖల నివేదికలను చదివి వినిపించారు. సభ ప్రారంభంకాగానే ఎంపీటీసీలు, సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. బీర్కూర్ ఎంపీటీసీ సందీప్ మాట్లాడుతూ స్థానిక అవసరాల కోసం ప్రభుత్వం ఇసుకను సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన స్థానిక అధికారులు స్థానిక అవసరాలకు ఇసుక ఇవ్వడం లేదంటూ వారు సమస్యను లేవనెత్తారు. గతంలో ఇలాంటి సమస్య ఎప్పుడు రాలేదని ఇసుక లేకుండా గ్రామాల్లో ఇండ్ల నిర్మాణం నిలిచిపోయాయని వారు సభాదృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అధికారులు స్పందించి స్థానిక అవసరాల కొరకు ఇసుకను ఇవ్వాలంటూ వారు కోరారు. వివిధ గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీరు రాని రోజుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని మిషన్ భగీరథ అధికారులు చెప్పారు. గత ప్రభుత్వం హయాంలోనే మిషన్ భగీరథ పనులు పూర్తయ్యాయని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తవద్దని అధికారులకు సూచించారు. విధుల నిర్వహణలో అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. వేసవికాలం దృష్ట్యా విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంటుందని విద్యుత్ కొరత లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు. గ్రామాల్లో వ్యవసాయానికి, గృహాలకు అప్రకటిత కరెంట్ కోతలు విధిస్తున్నారని పలువురు ఎంపీటీసీ సభ్యులు సభలో సమస్యను లేవనెత్తారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతుల పంటల వివరాలను సేకరించామని మండల వ్యవసాయాధికారిణి కమల సభాదృష్టికి తీసుకొచ్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయని నిత్యం వ్యవసాయ సిబ్బంది మ్యాచరింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని ఆమె తెలిపారు. మండలంలో ఉన్న గ్రామపంచాయతీ విద్యుత్ బకాయిల బిల్లులు ప్రభుత్వ నుంచి రావడం లేదని అందుకు గ్రామపంచాయతీ అధికారులు చెల్లించాలంటూ విద్యుత్ అధికారి సూచించారు. కార్యక్రమంలో మండల పరిధి అధికారులు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పలువురు

కాంగ్రెస్ పార్టీలో చేరిన బోధన్ ఎంపీపీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి-రాజేశ్వర్ దంపతులు శుక్రవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఎంపీపీ బుద్దె సావిత్రి దంపతులను పార్టీలో ఆహ్వానించారు. ఎంపీపీతో పాటు భవానిపేట్ మాజీ సర్పంచ్ పల్లెంపాటి కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు కొరకు కృషి చేస్తామని ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రైతుల సంక్షేమం కొరకు నిజాంషుగర్ ఫ్యాక్టరీ పున ప్రారంభం కొరకు కృషి చేస్తున్నందుకు దానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. వారివెంట సాలూర గ్రామ నాయకులు స్వామిగౌడ్, ఎంపీటీసీ సవిత, బొర్ర గంగారాం, శివకాంత్ పటేల్, రాజేశ్వర్, నరేందర్‌రెడ్డి, సంగెం మాగిరి పోశెట్టితో పాటు సుమారు వంద మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాహెర్‌బిన్ హందాన్, గంగాశంకర్, మంధర్నా రవి, డి.నాగేశ్వర్‌రావు, గణపతిరెడ్డి, నరేందర్‌రెడ్డి, బోధన పాటి కృష్ణ, ఇల్తెపు రమేష్, కేజీ గంగారాం, సాలురా, బోధన్ మండలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.


ఎంపీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

తాగునీటి ట్యాంక్‌ను తొలగించండి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామ పంచాయతీ పరిధిలోని తాగునీటి ట్యాంకును తొలగించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌కు జాతీయ రహదారి అధికారులు శుక్రవారం నోటీసు అందించారు. ఈ తాగునీరు ట్యాంక్ జాతీయ రహదారి స్థలంలో ఉన్నదని, దీన్ని తొలగించాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు ఎర్రవాటి గంగిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో రోడ్డు విస్తరణలో 1 కిలోమీటర్ 200 మీటర్ల పైప్‌లైన్ రోడ్డులో పోయిందని, ప్రస్తుతం నీటి పైపు లికేజీ అవుతుందన్నారు. ఆ పైపును బాగు చేయలేమని, అందుకు నూతన పైపు వేయాలని జాతీయ రహదారి అధికారులకు తెలిపారు. అధికారులు స్పందించి పైపు లైన్ బాగుచేయలని వారికి సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రవాటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నోటీసును అందజేస్తున్న దృశ్యం

మహనీయుల జయంతిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి

మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ర్యాలీని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని వీక్లీ మార్కెట్ నుంచి మున్సిపల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే భోజన పరివర్తన ర్యాలీకి బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

- ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రానికి చెందిన వట్నాల్వార్ హనుమండ్లు అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి వట్నాల్వార్ విట్టబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. తన కొడుకు చావుకు కారణమైన ఇద్దరు వ్యక్తులు మృతుడి అత్త, అతని బామ్మరిది మీద కేసు నమోదు చేసినట్టు ఎస్సై శుక్రవారం రాత్రి విలేకరులకు తెలిపారు.

కొండగట్టుకు హనుమాన్ స్వాముల మహాపాద యాత్ర

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రం నుంచి హనుమాన్ స్వాములు తెల్లవారు జామున బయలుదేరి హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కొండగట్టు వరకు పాదయాత్రను చేపట్టారు. శుక్రవారం మహా పాదయాత్రను ప్రారంభించారు.

హనుమాన్ మందిర్ అన్నదానం..

మండల కేంద్రంలో పాత పోతంగల్ గ్రామం నందు హనుమాన్ మందిరం వద్ద శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు హనుమాన్ స్వాముల మండల భిక్ష "మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం


పనులు చేపదుతున్న కూలీలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. మంగళ్‌పహాడ్, ఎడపల్లి గ్రామాల ఊర చెరువుల వద్ద పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. వడ్డేపల్లి, జంగం, ని తదితర గ్రామాలలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలను ఉపాధి కూలీలు తొలగిస్తున్నారు. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు రోజువారిగా పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎంపీడీవో గోపాలకృష్ణ, ఉపాధి హామీ ఎపిఓ వాణిశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ జ్యోతి మాట్లాడారు. మండుతున్న ఎండలను ఉపాధి హామీ కూలీల దృష్టిలో పెట్టుకొని ఏడు గంటలకు కూలి పనుల్లోకి వెళ్లి తిరిగి పది గంటలకు ఇంటికి చేరుకోవాలని ఆమె అన్నారు. జాబ్ కార్డు కలిగి ఉన్న ఉపాధి హామీ కూలీలకు మాత్రమే పనులు కల్పించాలన్నారు. కూలి పనులకు రానివారికి హాజరు వేయకూడదని ఆమె నొక్కి చెప్పారు.

కాంగ్రెస్‌ను గెలిపించాలి

- మోతే గ్రామంలో ఉపాధి కూలీల వద్ద ప్రచారం

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్‌ను గెలిపించాలని తాజా మాజీ సర్పంచ్ ఏలేటి రాంరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని మోతె గ్రామంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కర్‌ను గెలిపించాలని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ తమ అమూల్యమైన ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని వారు వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి కూలీలకు వివరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కూలీల వద్ద ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

చెక్‌పోస్టువద్ద వాహనాల తనిఖీ



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్ర శివారులోని బ్రహ్మంగారి గుట్ట వద్ద 63వ నంబర్ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం వాహనాలను ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ తనిఖీ చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా సరిహద్దు మండలమైన కమ్మర్‌పల్లి శివారులో అంతర్ జిల్లా చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్ చెక్ పోస్ట్ గుండా వెళ్లే వాహనాల్లో తనిఖీలు నిర్వహించారు. వాహనదారులతో మాట్లాడి వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు రూ.50వేలకు మించి నగదును వెంట ఉంచుకోవద్దని అన్నారు. అంతకంటే ఎక్కువ నగదుఉంటే అందుకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో చెక్ పోస్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరు పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును వ్యయ పరిశీలకులు డీ.ఎం.నిమేజీ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మాధవనగర్, ఇందల్వాయి తదితర ప్రాంతాల్లో ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు నిర్వహిస్తున్న తనిఖీలు, ఇతర కార్యకలాపాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, గట్టి నిఘా కొనసాగించాలని ఈ సందర్భంగా అబ్జర్వర్ సూచించారు. ఆయన వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా హజ్రత్ సయ్యద్‌షా అబుల్ ఫతే బందగి బాదుషా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు



ప్రార్థనలు చేస్తున్న ముస్లింసోదరులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని చారిత్రాత్మక హజ్రత్ సయ్యద్ షా అబుల్ ఫతే బందగి బాద్‌షా ఖాద్రీ రహముతుల్లాలేహ దర్గా వద్ద ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దర్గాకు గుసులే షరీఫ్, మహిఫిలే నాత్, తిలావతే ఖురాన్ పఠనంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. వంశపారంపర్య సజ్జాద్ ఏ. నషీన్ ముతావల్లి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యుడైన అబుల్ ఫతే సయ్యద్ బందగీ బాద్‌షా రియాజ్ ఖాద్రీ దర్గా షరీఫ్‌కు (సందల్) గంధంను భక్తిశ్రద్ధలతో మండల కేంద్రంలోని పురవీధుల మీదుగా ఊరేగింపుగా తీసుకొచ్చి దర్గాలో సమర్పించారు. అనంతరం దర్గా షరీఫ్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు.

గెలిపించండి.. అభివృద్ధి చేస్తాం

- నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్

రాష్ట్రంలో కాంగ్రెస్సే ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ వస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం కృషి చేయాలని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఉంది కాబట్టి కేంద్రంలో కూడా కాంగ్రెస్ వస్తే అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. తాను రైతు బిడ్డను రైతుల కష్టాలు నాకు తెలుసని, రైతుల కోసం కృషి చేస్తానని అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత మాట్లాడుతూ.. మండలానికి కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి జరిగిందని, మళ్ళీ ఇప్పటి వరకు మండలాన్ని ఎవ్వరూ కూడా పట్టించుకోలేదన్నారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిని అధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని, అభివృద్ధి చేసుకోవాలని కోరారు. తాహెర్ బిన్ మాట్లాడుతూ బూత్‌ల వారీగా విధులు నిర్వహించి జీవన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

వినయ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త కృషి చేసి ఓటు వేయించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు. గతంలో ఆర్మూర్ నియోజక వర్గం నుంచి 32 వేల ఓట్లు వేసి గెలిపించుకున్న ఎంపి అరవింద్ ఒక్క సారి కూడా మాక్లూర్ మండలానికి రాలేదని అన్నారు. ఒక్క ఇంటికి ముగ్గు పోసింది లేదన్నారు. ఎన్నికలు అవగానే గ్రామాల్లో స్థలాలు ఉన్న ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ముగ్గు పోసుకుందామన్నారు. బీడీ కార్మికులకు కూడా అర్హులకు అందిద్దామని తెలిపారు. అరవింద్ మీద పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ. 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల విద్యుత్, ఇతర పథకాలను ప్రజలకు తీసుక వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఇప్పుడు కష్టపడితే తరువాత మీరే సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపి అవుతారని తెలిపారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. 40 సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తిని పార్లమెంట్ కు పంపితే సమస్యలపై కేంద్రంలో మాట్లాడి మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. తమపై నమ్మకంతో జీవన్ రెడ్డిని గెలిపిస్తే, అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మరచంద్ర మోహన్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తాహెర్ బిన్ హుందన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గ ఇంఛార్జి పి. వినయ్ కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డేగ పోషెట్టి, పంచాయతీ సంఘటన అధ్యక్షులు గంగాధర్ గౌడ్, సొసైటీ చైర్మన్ బుర్రోల్ల అశోక్, ఎంపిటిసి గొవురీ ఒడ్డేన్న, పురుషోత్తం రావు, మండల అధ్యక్షులు రవి ప్రకాష్, సొసైటీ మాజీ చైర్మన్ దయాకర్ రావు, లింగ రావు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

గ్రామకమిటీ నుంచి తీర్మానం ఇవ్వాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామ్‌మోహన్‌రెడ్డి

నవతెలంగాణ - మాక్లూర్

మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని, అందుకు కావాల్సిన స్థలం కోసం గ్రామస్థులతో ప్రభుత్వ గిరాజ్ కళాశాల నిజామాబాద్ ప్రిన్సిపాల్ డా. రామ్ మోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వై. వేణు ప్రసాద్ గ్రామస్తులతో శుక్రవారం మాట్లాడారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు గ్రామ కమిటీ నుంచి తీర్మానం ఇవ్వాలని కోరారు. గ్రామ కమిటీ ద్వారా తీర్మానం అందిస్తామని, త్వరగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

బీజేపీ, ఎన్డీఏలను ఓడించండి

- 27న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి
- టిడిఎస్ఎఫ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీజేపీ, ఎన్డీఏలను ఓడించాలని, ఈనెల 27న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని టీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సోషల్ డెమోక్రటిక్ ఫోరం (టిడిఎస్ఎఫ్) జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని కోటగల్లీలోగల ఎన్ఆర్ భవన్ శుక్రవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల ప్రజలను, దేశాన్ని దోచుకున్న మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని మరిచి, అహంకారం, మత ఉన్మాదం, బూతులతో కాలం గడిపిన నిజామాబాద్ బిజెపి లోక్ సభ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెస్తానని చెప్పి అవినీతిపరులను పార్టీలో చేర్చుకుంటుందని ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు పాటిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబి స్తుందన్నారు. విద్యా, వైద్య రంగాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత పదేళ్లుగా దేశ సంపదను, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. నిరుద్యోగిత రేటు విపరీతంగా పెరిగిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. తద్వారా కార్పొరేట్ల ఆదాయం 30శాతం వృద్ధి చెందగా, పేద మధ్యతరగతి ప్రజల ఆదాయం 11శాతం పడిపోయిందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు 30శాతం నుండి 56 శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందన్నారు. 2023లో కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్లు బ్యాంకు రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయన్నారు. ప్రస్తుతం దేశం మతతత్వ విద్వేష రాజకీయాలతో అట్టుడుకుతుందన్నారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులపైనే ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, బీజేపీ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలన్నారు. అందుకోసం ప్రజలను విద్యార్థులను యువతను కార్మికులను రైతాంగాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే ఈనెల 27న జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు సంఘం భవనంలో పార్లమెంటు స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, యువత, కార్మిక, కర్షకులు ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఇనాం (ఐఎస్ఎం) రాష్ట్ర బాధ్యులు కృష్ణ ప్రసాద్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ జేవీ చలపతిరావు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ.పాపయ్య, సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు డి.రాజేశ్వర్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపెస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వినాయక్‌రెడ్డి

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుహాసిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవీపేట్ సబ్ స్టేషన్ 33 కెవి పరిధిలోని అభంగ పట్నం, అబ్బాపూర్, నవీపేట్, దర్యాపూర్ తాండ,స్టేషన్ ఏరియా, పొతంగల్, శివతాండ, హనుమాన్ ఫారం, శ్రీరామ తాండ, అలాగే కమలాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మహంతం, రెడ్డి ఫారం, మోకాన్ పల్లి, గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని సూచించారు.

హైలెవల్ బ్రిడ్జి పనులు ప్రారంభం

- నవతెలంగాణ కథనానికి స్పందన



పనులు ప్రారంభించిన అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైలెవెల్ బ్రిడ్జి పనులపై నాన్చుడు ఎందుకు అనే శీర్షిక ఈనెల 15 నవ తెలంగాణలో ప్రచురితమైన వార్త కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టారు. దానిలో భాగంగానే ఇందల్వాయి మండలంలోని వెంగల్ పాడ్ (పాటి తాండ) వద్ద ఇందల్ వాయి భీంగల్ రహదారి మోరగు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి.

లింగాపూర్ బ్రిడ్జి పనులు ప్రారంభం ఎప్పుడు..?

ఒకే రోజు రెండు చోట్ల గత ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఒక హైలెవల్ బ్రిడ్జి పనులు ప్రారంభమైనప్పటికీ ఇంకొక్కటి లింగాపూర్ వాగు వద్ద ఏడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు కొనసాడం లేదు. ఈ బ్రిడ్జి వర్షాకాలంలో అత్యంత ప్రమాదకరంగా మారుతుందని, వర్షాకాలం వచ్చేలోపే లింగాపూర్ వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేసే విధంగా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు నవతెలంగాణ కథనానికి స్పందించి వెంగళ్ పాడ్ మోరగు వాగు పనులు ప్రారంభం కావడంతో వాహనదారులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నవ తెలంగాణకు ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యమకారులపై కాల్పులు జరుపుతున్న చత్తీస్‌ఘడ్ ప్రభుత్వాన్ని భర్త రఫ్ చేయాలి

సిపిఐ(ఎంఎల్)చంద్రపుల్లారెడ్డి పార్టీ

నవతెలంగాణ-ఆర్మూర్

ఉద్యమకారుల పైన కాల్పులు జరుపుతున్న ఛత్తీస్ గడ్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎంఎల్)చంద్రపుల్లారెడ్డి పార్టీ ఉత్తర తెలంగాణ జోనల్. కమిటీ కార్యదర్శి ఎస్. అర్జున్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనుల పక్షాన పేద ప్రజల పక్షాన పోరాడుతున్న వారిపైన బిజెపి సర్కార్ ఛత్తీస్‌ఘఢ్ దండకారణ్యంలో కాంకేర్ జిల్లా మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతంలో లోకసభ ఎన్నికలు జరుగుతున్న. నేపథ్యంతో పోలీసులు. భద్రత దళాలు కూంబింగ్ నిర్వహిస్తూ ఆదివాసులతో సమావేశం నిర్వహిస్తుండగా మంగళవారం ఎలాంటి హెచ్చరికలు లేకుండా దాడి చేసి 29మంది ఉద్యమకారులని పొట్టన పెట్టుకున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అక్కడ చత్తిస్‌ఘడ్‌లోఉన్న ఖనిజ సంపదను. ఆదాని అంబానీలకు కట్టబెట్టడం కోసం అక్కడి సర్కారు, కేంద్రంలోని మోడీ సర్కారు కంకణం కట్టుకున్నాయని తెలిపారు. ఈ ఎన్కౌంటర్లో పాల్గొన్న అధికారులను సుప్రీంకోర్టు జడ్జితో పూర్తి విచారణ జరిపి ఉద్యమకారులను చంపిన దోషులను శిక్షించాలని పేర్కొన్నారు. చత్తీస్‌ఘడ్ ప్రభుత్వం మావోయిస్టు ఉద్యమకారులతో చర్చలు జరిపి. వారి సమస్యలు పరిష్కరించాలని శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-భీంగల్

భీమ్‌గల్ పట్టణ కేంద్రానికి చెందిన పలు వార్డులకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. 1 వ వార్డు నుండి అడ్వకేట్ సురేష్, కళ్యాణ్ మరో 20 మంది, 2 వార్డు నుండి వెంకటేష్, గడ్డం గంగాధర్,దాసు, నాని మరియు మరో 20 మంది, 4 వ వార్డ్ నుండి మీసాల శ్రీను, శ్రీను,చిన్ని, సురేష్,నవీన్ మరో 30 మంది, 5వ వార్డు నుండి సుంక నారాయణ ,అజ్జు, రవి, భరత్ మరో 20 మంది, 8 వ వార్డ్ నుండి టిఆర్ఎస్ చందారం,పులి, భరత్, కళ్యాణ్ 11వ వార్డ్ నుండి అన్న సల్మాన్, అంజుమ్ మరో 30 మంది టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో జీవన్ రెడ్డి గారి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సునీల్ రెడ్డి కోరారు పార్లమెంట్ ఎన్నికల తర్వాత భీంగల్ పట్టణాన్ని సుందరీకరణ చేసే బాధ్యత తీసుకుంటానని, భీంగల్ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు జే జే నర్సయ్య, ఎస్సీ అధ్యక్షుడు అనంతరావు, మల్లె లక్ష్మణ్, సాయిబాబా, పల్లె శేఖర్, రత్నం, కొరాడి రాజు, కొరాడి లింబాద్రి, సేవాలాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలుకు స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో ఇంటి పన్ను వసూళ్లను గ్రామపంచాయతీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. లక్ష్యాన్ని అధిగమించేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిల్ కలెక్టర్లను బృందాలుగా ఏర్పాటు చేశారు. వీరంతా శుక్రవారం ఉదయం నుంచి ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేశారు.

ముగ్గురికి రెండు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురి కి రెండు రోజులపాటు జైలు శిక్ష విధించినట్లు నిజామాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ శుక్రవారం తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన 17 మందికి ట్రాఫిక్ సిఐ వెంకట రమణ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో మెజిస్ట్రేట్ సయ్యద్ ఖదీర్ ముందర హాజరు పరిచామని అన్నారు. మెజిస్ట్రేట్ 14మందికి 17600రూపాయల జరిమానా విధించారని, అలాగే మరో ముగ్గురు వ్యక్తులకు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించారని తెలిపారు.

398 పశువులకు టీకాలు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో పశు వైద్యశాల అధ్వర్యంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశు వైద్యులు కిరణ్ దేశ్ పాండే శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా 398 పశువులకు టీకాలను వేశారు. ప్రతి రైతు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో డా. ఉమమ సహెర్, విఎల్‌ఓ వినిత, విఏ అహ్మద్ పాషా, గోపాల మిత్ర సుధీర్, వ్యాక్సినేటర్ జైల్ సింగ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నువ్వుల పంట పరిశీలన



నవతెలంగాణ-ఏర్గట్ల

గుమ్మిర్యాల్ గ్రామంలోని నువ్వుల పంటలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నువ్వులకు వేరుకుళ్ళు తెగులు ఆశించే వీలుందని, నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటర్ నీటికి 3 గ్రాముల చొప్పున మొక్కకు పిచికారీ చేయాలని అన్నారు.వెర్రి తెగులు ఆశించినట్లు గమనిస్తే నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మిల్లిల మందును లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని అన్నారు. కాయతొలుచు పురుగు ఆశిస్తే నివారణకు ప్రొఫినోపాస్ 2 మిల్లి లీటర్ల మందును లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు సాయి సచిన్, స్నేహ, రైతులు పాల్గొన్నారు.

నల్లవెల్లి సొసైటి ఇంచార్జీ చైర్మన్‌గా రమేష్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి సహకార సొసైటీ ఇంచార్జీ చైర్మన్‌గా రమేష్‌కు డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ అధికారి ఎస్.శ్రీనివాస్ రావు నియామకపు పత్రాన్ని శుక్రవారం అందజేశారు. అనంతరం ఆయన తాత్కాలిక భాద్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి ఎస్.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు చైర్మన్‌గా ఉన్న సాంబార్ మోహన్‌పై తొమ్మిది మంది డైరె క్టర్లు ఈనెల 1న అవిశ్వాసానికి మద్దతుగా నోటీసు అందజేశారని అన్నారు. దానిలో భాగంగానే ఈనెల 3న చైర్మన్, మిగిలిన సభ్యులకు నోటిసులను అందజేశామని, ఈ నెల 19న అవిశ్వాస తీర్మానంపై చర్చ, సమావేశం ఏర్పాటు చేసినట్లు డిసిఓ వివరించారు. శుక్రవారం 11గంటలకు నిర్వహించావల్సిన సమావేశంకు అరగంట ముందు చైర్మన్ సాంబార్ మోహన్ చైర్మన్ పదవికి రాజీనామా సమర్పించారని, వెంటనే దాన్ని ఆమోదించినట్లు తెలిపారు. రాజినామా సమర్పించడంతో కోరం ఉన్న అవిశ్వాసంపై చర్చ లేకుండా ఖాళీ అయిన చైర్మన్ స్థానానికి ఇంచార్జీ చైర్మన్‌గా ప్రస్తుతం వైస్ చైర్మన్‌గా ఉన్న రమేష్ కు తాత్కాలిక చైర్మన్‌గా బాధ్యతలను అప్పగించామన్నారు. త్వరలో రాష్ట్ర ఎన్నికల అథారిటీ కి నివేదికను అందజేయడం జరిగుతుందని, చైర్మన్ ఎన్నిక తేదీ ఎన్నికల అథారిటీ ప్రకటించాడం జరుగుతుందని డిసిఓ పేర్కొన్నారు.



ఇంఛార్జి చైర్మన్‌కు నియామక పత్రం అందజేస్తున్న అధికారి

క్యాంపు నుండి నేరుగా..

గత కొన్ని రోజులుగా9మంది డైరెక్టర్లు క్యాంపులో ఉంటు న్నారు. శుక్రవారం డీసీవో శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బలనిరూపణ పరీక్ష ఉదయం 11గంటలకు ఉండటంతో సమయానికి డైరెక్టర్లు సహకార సొసైటీకి చేరుకున్నారు. త్వరలో జరిగే చైర్మన్ ఎన్నిక తేదీ కంటే ముందే నల్లవెల్లి గ్రామానికి చెందిన డైరెక్టర్ నోముల శ్రీనివాస్ రెడ్డి కానున్నట్లు తెలిసింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిచ్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె మల్లేష్, ఇందల్‌వాయి ఎస్సై మనోజ్ కుమార్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, సిఈఓ తేజ గౌడ్, సహకార సొసైటీ క్లస్టర్ అధికారి బి పోచయ్య, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

5
నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | ఏప్రిల్ 20, 2024 | www.navatelangana.com

ఉపాధి పనులను పరిశీలించి ఏపీఓ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి గ్రామంలో కూలీలు చేపడుతున్న ఉపాధి పనులను ఎ.పి.ఓ మధు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ.. కందకాలను కొలత ప్రకారం తవ్వలాని సూచించారు. ఉపాధి పనిని 4 గంటలు చేయాలని తెలిపారు. సమయపాలన పాటించాలని అన్నారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ కైలాష్, ఫీల్డ్ అసిస్టెంట్ మామిండ్ల అనిత ఉన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఏపీవో

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నందివాడ గ్రామానికి చెందిన గుర్రపు నారాయణ బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయినందున తాము ఆ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటు అయిన టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారి అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. అందుకోసమే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి సైతం చేరారని తెలిపారు. మరికొంతమంది కార్మిక సంఘం నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేరిపిస్తున్నట్లు తెలిపారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో
బీజేపీ విఫలం

- ఇచ్చిన హామీ ఏ ఒక్కటీ నెరవేర్చలే
- బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు


మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-బోధన్

ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందాయని తెలిపారు. కానీ తిరిగి మూడవసారిగా దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ బిజెపి ఎన్డిఏ అధికారంలోకి రావాలని కలలుగంటున్నాయని ఎద్దేవా చేశారు. ఈ కలలు దేశంలో నిజమయ్యే పరిస్థితి లేదని, కచ్చితంగా భారతదేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని తాము భావిస్తున్నామన్నారు. ఇప్పటివరకు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. ప్రధానంగా ప్రతి సంవత్సరం రెండు కోట్ల మందికి ఉద్యోగాలకు ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదని అన్నారు. ఉన్న ఉద్యోగాలే దేశవ్యాప్తంగా ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ సంస్థలను ప్రయివేటికరణచేసి ఉద్యోగాలను తొలగించి పెట్టుబడుదారులకు దోచిపెట్టారని విమర్శించారు. దేశంలో ఇండ్లు లేని పేద ప్రజలందరికీ 2022 నాటికి ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టిస్తామన్నారు. కానీ నేటికీ కోట్లాదిమందికి ఇంటి స్థలం గాని ఇండ్లు గాని లేని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరణ చేసి ప్రజల సొమ్ము ప్రభుత్వ సొమ్మును పెట్టుబడుదారులకు అంబానీ, ఆదానీలకు దోచిపెట్టినట్టు తెలిపారు. దేశంలో ఉన్న పెట్టుబడుదారులు, నల్ల డబ్బును విదేశాలలో దాచి పెట్టుకుంటే వాటిని ఇండియాకు తీసుకువచ్చి ప్రతి పేదవారికి బ్యాంక్ అకౌంట్ తీసి పదిహేను లక్షల రూపాయలు ఇస్తామని, ఇప్పటికీ అది అమలు చేయలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ఒకవైపు కులాల పేరు మీద మతాల పేరు మీద ప్రాంతాల పేరు మీద తిరిగి 2024 ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, అందుకని దేశంలో ఉన్న నిరుద్యోగులు, యువత, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు తమ అమూల్యమైన ఓటును బిజెపికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమిలో ఉన్న భాగస్వామ్య పార్టీలకు ఓటు వేసి ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) బోధన్ అసెంబ్లీ నియోజకవర్గం ఏరియా కమిటీ కార్యదర్శి ఏషాల గంగాధర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు. కార్యదర్శివర్గ కమిటీ సభ్యులు జమ్మిశెట్టి శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ఏరియా కమిటీ సభ్యులు జంగం గంగాధర్ పాల్గొన్నారు.

విద్యుత్‌లో సరఫరాలో అంతరాయం ఉండొద్దు

- విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ బాబు


మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ బాబు

నవతెలంగాణ-లింగంపేట్

తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా చూడాలని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ బాబు విద్యుత్ శాఖ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నాగిరెడ్డిపేట్, ఎల్లారెడ్డి, లింగంపేట్, గాంధారి, శెట్టిపల్లి సంగారెడ్డి, సర్వాపూర్ ఆరు సెక్షన్ల పరిధిలో ఏఈలకు విద్యుత్ సిబ్బందికి అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రమేష్ బాబు మాట్లాడుతూ.. తరచుగా విద్యుత్‌లో అంతరాయం జరగకుండా ఖచ్చితంగా జాగ్రత్తలు పాటించాలన్నారు. అంతరాయం కలగడం వలన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతే కాకుండా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ అంతరాయం ఏ విధంగా జరిగిందో సిబ్బంది ముందస్తుగా వాటిని పసిగట్టాలని ఆయన సూచించారు. విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ వైర్లకు చెట్టుకొమ్మలు తగలకుండా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. అంతేకాకుండా తరచుగా ట్రాన్స్‌ఫార్మర్‌లు మరమ్మతు గురికావడంతో వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. అదేవిధంగా విద్యుత్ బకాయిలను సకాలంలో వసూలు చేయాలని, వందశాతం పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిఈ గణేష్, ఏఈ సత్యనారాయణ, అశోక్, హరీష్, ధర్మేశ్వర్, ఆయా మండలాల ఏఈలు విద్యుత్ సిబ్బంది, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

- రెండు లక్షల రైతు రుణమాఫీని పొందండి
- ఏనుగు రవీందర్ రెడ్డి రాకతో కారు ఖాళీ
- జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్


మాట్లాడుతున్న జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కర్

నవతెలంగాణ-వర్ని

దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలిపించుకుని.. రైతులు రూ.2 లక్షల రుణమాఫీ పొందాలని జాహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మండలాలైన చందూర్, మోస్రా, వర్ని, రుద్రూర్ మండలాల పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు దఫాలు ఎంపీగా ఉన్న బిబి పాటిల్ ఒక్కసారైనా నియోజకవర్గానికి వచ్చారా? అని ప్రశ్నించారు. పోచారం బిబి పాటిల్‌ను గుమస్తా పెట్టాడు. పోచారమే మళ్ళీ బిబి పాటిల్‌కు తెలుగు రాదు ఎలా గెలుస్తాడు అంటున్నారని ఇది వారి రాజకీయమని విమర్శించారు. బిబి పాటిల్‌కు పదవి ప్రజలకు సేవ కోసం కాదని.. బిజినెస్ కోసం అని, అందుకే బిఆర్ఎస్‌ను వదలి బిజెపిలో చేరాడని తెలిపారు. 2019లో బీబీపాటిల్ ఎంపీగా ఉన్నప్పుడు రైల్ వే కోసం ప్రతిపాదన చేసినా ఇప్పటికీ ఆ పని బిబి పాటిల్ చేసిందేమీ లేదన్నారు. వీరిని గెలిపిస్తే పనులు కావన్నారు. నియోజకవర్గంలో ఏనుగు రవీందర్‌రెడ్డి ఓడినా ఇక్కడే ఉండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలగాన్ని పెంచారని అన్నారు. అనంతరం నియోజకవర్గం ఇంచార్జి ఏనుగు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పోచారం కుటుంబ సభ్యులు వారి పార్టీ వ్యక్తులు కాంగ్రెస్‌లోని వస్తే బెదిరింపులు చేస్తున్నారని తెలిపారు. పోచారం నీవు చేసిన ప్రతి అబద్ధం హామీలన్నీ.. నా దగ్గర ఉన్నాయని, ఇక గాలి అనిల్ కుమార్ గాలిలోనే పోతాడానీ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ ఊర్లోనే ఉంటూ ప్రచారం చేయాలని, సమయం తీసుకోని ఎంపీ అభ్యర్థినీ ఏ భూత్ స్థాయి గెలిపిస్తుందో వారికే ఇందిరమ్మ కమిటీలో సభ్యులుగా ఉంటారని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 40 యేండ్లలో ఒక సారి మాత్రమే నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపొందిందన్నారు. ఇప్పుడు మన పార్టీ బలం పెరిగింది ఎంపీగా సురేష్ కుమారును గెలిపించుకుందామని అన్నారు. పోచారం నీవు ఇండ్లు ఇచ్చావు.. పేదల బిల్లులు తిమింగళంగా మింగావని విమర్శించారు. 'నీకు ఎవరు భయపడరు. కార్యకర్తలకు నేను, సురేష్ కుమార్ అండగా ఉన్నాం. 500 కోట్లతో నిజాంసాగర్ కెనాల్‌ను ప్లానింగ్ చేసింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. మోస్రా మండల బీఆర్ఎస్ కోఆప్షన్ మెంబర్ ఫిరోజ్ ఖాన్ సురేష్ షెట్కర్, ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో 30 మంది మైనార్టీ సోదరులతో పార్టీ కండువాలు కప్పుకొని చేరారు. లక్ష్మాపూర్, ఘన్‌పూర్ గ్రామాల నుంచి సుమారు 200ల మంది, వర్ని, రుద్రూర్ మండలాల నుంచి 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సురేష్ గిరిజా, మండల అధ్యక్షులు సురేష్ బాబా, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాసరావు, పిసిసి డెలిగేట్ కొనిపూరు రాజారెడ్డి, సీనియర్ నాయకులు గంగాప్రసాద్, మేక వీర్రాజు, నేమాని వీర్రాజు, మాజీ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, చందూర్ వైస్ ఎంపీపీ దశగౌడ్, అశోక్‌రెడ్డి, హైమద్, ఘన్‌పూర్ గ్రామ అధ్యక్షులు కృష్ణ, ఎండి భారీ, గంగాధరప్ప, ప్రతాప్‌సింగ్ పార్టీ కార్యకర్తలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణం కోసం విరాళం అందజేత

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయం రాజగోపురం నిర్మాణం కోసం జడ్పీటీసీ భారతి తీర్మాల్‌గౌడ్ రూ.25,500 నగదును ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం కమిటీ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ.. ఆలయంలోని రాజగోపురం నిర్మాణం కోసం దాతలు సహకరించాలని కోరారు. ఆలయం ధర్మకర్తలు తదితరులున్నారు.

హోరాహోరీగా కుస్తీ పోటీలు

- దంగల్ సినిమాను తలపించిన వైనం

నవతెలంగాణ-పిట్లం/లింగంపేట్

మండల కేంద్ర పిట్లం గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ (పాత గడి ఆవరణలో) నిర్వహించిన కుస్తీ పోటీలు అంతర్ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల మల్ల యోధుల కుస్తీ పోటీలు హోరాహోరీగా తలపడ్డారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు చిన్నారుల 50 రూపాయలతో ప్రారంభమైన కుస్తీ పోటీలలో పురుషులతోపాటు, మహిళ మల్ల యోధులు నువ్వా నేనా అన్న చందంగా కొనసాగినప్పటికీ 'దంగల్ సినిమాను తలపించాయి. ఈ పోటీలలో మహారాష్ట్రలోని నాసిక్, లాతూర్ మల్ల యోధులతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని అంతర్ జిల్లా సంగారెడ్డిలోని నారాయణఖేడ్, సిర్గపూర్, కల్హేర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ డివిజన్ కేంద్రం తోపాటు, జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, డోంగ్లి, పెద్దకొడప్‌గల్, నిజాంసాగర్, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని పలు మండలాల మల్లయోధులు పాల్గొన్నారు. కాగా సెమీ ఫైనల్ కుస్తీకి గాను నాలుగు, ఫైనల్ కుస్తీకి గాను 6 తులాల వెండి కడియంలను అందజేశారు. మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన యోగేశ్వర్ పాటిల్, కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని అంతాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల గంగారాం అనే ఇద్దరు మల్లయోధులు తలపడగా.. ఎరుకల గంగారాం విజయం సాధించి ఆరు తులాల వెండి కడియంను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు రామ్‌రెడ్డి, మండలాధ్యక్షులు జంబిగే హన్మాండ్లు, మాజీ సర్పంచ్ హనుమ గంగారాం, సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, సూరత్ వంత్‌రెడ్డి, చిప్ప శివ, విశ్రాంత ఉపాధ్యాయులు మరగల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.


పిట్లం : తలపడుతున్న మల్లయోధులు


లింగంపేట్ : తలపడుతున్న మల్లయోధులు

భవానీపేటలో కుస్తీ పోటీలు..

లింగంపేట్ : మండలంలోని భవానిపేట గ్రామంలో శుక్రవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా శ్రీరామనవి అనంతరం కుస్తీ పోటీలను నిర్వహిస్తారు. అందులో భాగంగానే శుక్రవారం మధ్యాహ్నం నుంచి కుస్తీ పోటీలు నిర్వహించడంతో దూర ప్రాంతాల నుంచి మల్ల యోధులు ఆసక్తితో పాల్గొన్నారు. టెంకాయ కుస్తీ నుంచి మొదలుకొని వెండి కడియాల వరకు నిర్వహించారు. వందలాది మంది ప్రజలు కుస్తీపోటీలను పెద్ద ఎత్తున ఆసక్తితో తిలకించారు. లకు వెండి కడియాలను అందజేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను
జూన్ 10లోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పనులను జూన్ 10 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. శుక్రవారం రాజంపేట మండలంలోని ఆరెపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, ఆరెపల్లి తండా పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో గ్రామా సమాఖ్యల ఆధ్వర్యంలో పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్ వంటి మౌలిక వసతులు, చిన్న చిన్న మర్మమతులను చేపట్టి పూర్తిచేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ సుష్మాపైరెడ్డి, ఏఈ ఆనందం, ఎంఈఓ రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు లత తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థులు

కంటైనర్‌లో జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు ఈవీఎంల తరలింపు

జిల్లాకు కేటాయించిన ఈవీఎంలను క్లోస్డ్ కంటైనర్‌లో జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం పోలీసు కార్యాలయం సమీపంలోని ఈవీఎం ల తరలింపును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టారు. ఈనెల 3న ఈవీఎంల మొదటి రాండమైజేషన్, ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేయగా నియోజకవర్గాలకు వాటి తరలింపును నేడు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈవీఎం యంత్రాలపై అపోహలను తొలగించి, పారదర్శకత తీసుకు వచ్చేందుకు ఎన్నికల కమిషన్ ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభించిందని, ఏ ఈవీఎం యంత్రం ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో వెళ్తుందో ఆన్‌లైన్ ఎన్నికల కమిషన్ రూపొందించిన సాఫ్ట్‌వేర్ మాత్రమే నిర్దేశిస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో ఈవీఎం యంత్రాన్ని ఇతరులు కంట్రోల్ చేయడం కుదరదని అన్నారు. జుక్కల్ నియోజకవర్గానికి 318 చొప్పున బ్యాలట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 357 వివిప్యాట్‌లను తరలిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎలారెడ్డి నియోజకవర్గానికి 337 చొప్పున బ్యాలట్, కంట్రోల్ యూనిట్లను, 378 వివిప్యాట్‌లను క్లోస్డ్ కంటైన ర్‌లో తరలిస్తున్నామన్నారు. కామారెడ్డి నియోజకవర్గానికి 33 చొప్పున బ్యాలట్, కంట్రోల్ యూనిట్లు, 372 వివిప్యా ట్‌లను కేటాయించామని, మరి 199 బ్యాలెట్ యూనిట్లు, 147 కంట్రోల్ యూనిట్లు, 71 వివిప్యాట్‌లు జిల్లా కేంద్రంలో రిజర్వులో ఉంచుతున్నామన్నారు. ఈ ప్రక్రియను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ దగ్గరుండి పర్యవేక్షిస్తూ రాత్రి వరకు ఆయా నియోజకవర్గాలకు గట్టి పోలీసు బందోబస్తు మధ్య తరలించనున్నారు. అక్కడకు చేరుకున్న తరువాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాములో భద్రపరుస్తారని కలెక్టర్ తెలిపారు.

ముదిరాజ్‌ల సంక్షేమానికి
రాష్ట్ర ప్రభుత్వం కృషి


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న షబ్బీర్ అలీ

నవతెలంగాణ-దోమకొండ

ముదిరాజ్‌ల అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణం వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ముదిరాజ్‌లకు బీసీ డి నుండి బీసీ ఏలకు రిజర్వేషన్ మార్చడం కోసం సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు. ముదిరాజ్‌లకు బీసీఏ రిజర్వేషన్ మార్చడంతో యువతకు ఉద్యోగం, ఉపాధి, అవకాశాలు రావడంతో పాటు తదితర రంగాలలో ముదిరాజ్‌లు అభివృద్ధి చెందుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీని ముదిరాజ్ పెద్దమ్మ ఆలయం కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, ముదిరాజ్ పెద్దమ్మ ఆలయం కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మన్, ఉపాధ్యక్షులు పెద్ద బాలయ్య ప్రధాన కార్యదర్శి బోయిని సత్యం, కోశాధికారి కామిండ్ల నర్సింలు, ఆలయం కమిటీ సభ్యులు, రాష్ట్ర ముదిరాజ్ సంఘము కార్యదర్శి అబ్రబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్ర సేన రెడ్డి, అనంతరెడ్డి, మధు, రామస్వామి గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన

నవతెలంగాణ-కామారెడ్డి

మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం బిబిపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో రెడ్‌క్రాస్ సొసైటీ, గ్రామపంచాయతీ సంయుక్త సహకారంతో రైతు వేదిక వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంటి, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కణతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా అందజేశారు. ఈ వైద్య శిబిరంలో 136 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేసి, ఆపరేషన్ అవసరమున్న 54 మందిని హైదరాబాద్ రిఫర్ చేశారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్టు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజ్‌గౌడ్ తెలిపారు. ఈ వైద్య శిబిర కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాకేష్‌రెడ్డి, రెడ్‌క్రాస్ ఎంసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, అల్వాల శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్లు వినయ్, శ్రావ్య, సాగర్, స్వాగత్, వంశీ, సంతోష్ మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పాల్గొన్న పలువురు

కాంగ్రెస్ పాలనతోనే సమస్యల పరిష్కారం

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్

కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో రాగానే రైతులు పండించిన వరి పంటకు రూ.500 బోనస్ చెల్లిస్తామని, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రవి గార్డెన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ధర్మపురి అరవింద్ ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని ఐదు సంవత్సరాలు అయినా తేలేదని అన్నారు. ఎర్రజొన్న రైతులను ఆదుకోలేదని అన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. రైతు సంక్షేమం కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో మూతపడిన నిజాంషుగర్ ఫ్యాక్టరీలను డిసెంబర్ వరకు తెర్పించడానికి కృషి చేస్తానన్నారు. నిజాంసాగర్ కెనాల్‌ను ఆధునీకరించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించి వారి డిమాండ్లను నెరవేరుస్తామన్నారు. అలాగే వరికి కనీసం మద్దతుధర ఇస్తామన్నారు. మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ఆదానీ, అంబానీలకు లక్షల కోట్ల ఆదాయం కల్పిస్తూ వారికి మేలు చేశారన్నారు. అధికారంలో వస్తే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అలాగే బీడీ కార్మికులకు 4000/-రూపాయల పింఛన్ ఇస్తామని, గల్ఫ్ బాధితులను ఆదుకుంటామన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

పాదయాత్రతో పేదల కష్టాలు తెలుసుకున్న నాయకుడు రాహుల్ : ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి..

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పేదల కష్టాలు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ 4000 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేశారని ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి అన్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ ద్వారా పనిచేస్తున్న కూలీలకు రూ.400 రూపాయల కూలీ చెల్లించేలా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుకరిస్తూ ఉన్న ఉద్యోగాలను తొలగించిందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికలలో భాగంగా ప్రతి పోలింగ్ బూతులో ఓటింగ్ శాతం పెరగాలని భారీ మెజారిటీతో జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నగేష్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రజిత యాదవ్, బోధన్ ఎంపిపి బుద్దె సావిత్రి, మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గంగ శంకర్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బుద్దె రాజేశ్వర్, నాగేశ్వరరావు, అల్లె రమేష్, పాషా మోహినోద్దీన్, ఎల్లయ్య, మందర్న రవి, తదితరులు పాల్గొన్నారు.